క్లుప్తంగా

నర్సరీల్లో నాణ్యమైన విత్తనాలు నాటాలి



పిన్నాయిపాలెంలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

సూర్యాపేట రూరల్ : నర్సరీల్లో నాణ్యమైన విత్తనాలు నాటాలని, నాటి విత్తనాలు మొల కెత్తే విధంగా చూడాలని ఎంపీడీఓ శ్రీనివాస రావు అధికారులకు సూచించారు. బుధవారం మండల పరిధిలోని పిన్నాయిపాలెం, సఫావత్ తండా గ్రామపంచాయతీల్లోని నర్సరీలను ఆయన పరిశీలించి మాట్లాడారు. నర్సరీల నిర్వహణపై అధికారులు ఎప్పటికప్పుడు పర్య వేక్షణ చేపట్టాలన్నారు. ఆయన వెంట ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసి స్టెంట్లు తదితరులు ఉన్నారు.

పాస్టర్ ఆంథోనికి నివాళి



ఆంథోని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న పాస్టర్లు

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలోని బెతేల్ గ్లోబల్ చర్చిలో పాస్టర్ రెంటాల ఆంథోని మొదటి వర్ధంతిని వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ.. ఆంథోని క్రీస్తు సేవ లో ఎంతో మంది పాస్టర్లకు చేయూతనందిం చారని అన్నారు. ఆయన మృతి కుటుంబానికి తీరనిలోటన్నారు. కార్యక్రమంలో పాస్టర్లు అల్లూరి అబ్రహం, మోజెస్, జాన్‌ప్రకాష్, రాజారత్నం, జీవరత్నం, ఎల్క ప్రభాకర్, లాజర్, ఏసురత్నం, సుధాకర్, డీకెన్ ఫాదర్ యాకోబు తదితరులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగుల సమ్మె



ధర్నా చేస్తున్న తపాలా ఉద్యోగులు

నూతనకల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తపాలా ఉద్యోగులు బుధవారం మండల కేంద్రంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా శాఖ ఉద్యోగులు పలువురు మాట్లాడారు. కమలేష్ చంద్ర సిఫారసులను అమలు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా గ్రామీణ తపాలా ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. 8గంటల పనిదినాన్ని కల్పించి సివిల్ సర్వెంట్‌ను చేయా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల పరిధిలోని అన్ని గ్రామీణ తపాలా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కనకయ్య మృతికి సంతాపం



మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

చివ్వెంల(సూర్యాపేట) : మండల పరిధిలోని అక్కలదేవిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ ఎస్ నాయకుడు మండవ కనకయ్య(50) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. దీంతో మృతదేహాన్ని బీఆర్‌ఎస్ మండల నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్ రెడ్డి, సర్పంచ్ పుట్ట గుర్వేందర్, గుగులోతు అనిల్‌నాయక్, ఎర్రుల కళ్యాణి, మేరిగ ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం



ఎమ్మెల్యే సామేల్‌ను సన్మానిస్తున్న నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : తుంగతుర్తి ఎమ్మె ల్యే మందుల సామేల్‌ను కాంగ్రెస్ మండల నాయకులు బుధవారం హైదరాబాద్‌లో ఆయ న నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజ య్య, పట్టణ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎన్ఎస్ యూఐ జిల్లా అధ్యక్షుడు కందుకూరి అంబేద్క ర్, మల్లయ్య, సుధాకర్, విశ్వేశ్వర్, దిలీప్, వం శీ, భాస్కర్, రాజు, రాహుల్‌నాయక్ ఉన్నారు.

మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

- డ్రెయినేజీలు లేక రోడ్లపైనే పారుతున్న మురుగునీరు
- పైపులైన్ల లీకేజీతో తాగునీరు కలుషితం
- పట్టించుకోని పాలకవర్గం, అధికారులు



తిరుమలగిరిలోని మోత్కూరు రోడ్డులో నిలిచిన మురుగు నీరు



తిరుమలగిరిలో 14వ వార్డులో డ్రెయినేజీ నిండి రోడ్డు పైకి వస్తున్న మురుగు నీరు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మున్సిపాలిటీల్లో పారిశు ద్ధ్యం అస్తవ్యస్తంగా మారుతుంది. డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక రోడ్లపైనే మురుగునీరు పారుతుంది. అదే విధంగా పైపులైన్ల లీకేజీతో మంచినీరు కలుషితమవు తోంది. ప్రస్తుతం తిరుమలగిరి మున్సిపాలిటీలో ఇదే పరిస్థితి నెలకొంది. నూతనంగా మున్సిపాలిటీగా ఏర్పడితే అభివృద్ధిలో విరాజిల్లుతూ సుందరవనంగా మారుతుందనుకున్న మున్సిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో అధ్వానంగా మారుతుంది. తిరుమలగిరి, మాలిపురం, అనంతారం, నం దాపురం గ్రామాలతో కలిసి 2018 ఆగస్టు 2వ తేదీన తిరుమలగిరి మున్సిపాలిటీగా ఏర్పడింది. నూతనం గా ఏర్పడిన మున్సిపాలిటీలో సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయార య్యాయి. ముఖ్యంగా అండర్ డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేకపోవడంతో రోడ్లపైనే మురుగునీరు పారు తుంది. స్థానిక తెలంగాణ చౌరస్తాలో మోత్కూరు రోడ్డు వైపు ఉన్న డ్రెయినేజీ సరిగా లేక దుకాణాల ఎదుట నుంచి మురుగునీరు రోడ్డుపైకి వస్తుండటం తో దుర్గంధం వెదజల్లుతుంది. ఈ ప్రధాన రహదారి వెంట వెళ్తున్న బాటసారులు తీవ్ర అసౌకర్యానికి గుర వుతున్నారు. శివారు ప్రాంతాల్లో కూడా డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. నెలలో రెండు, మూడుసార్లు కూడా కాల్వలు శుభ్రం చేయకపోవడం తో మట్టి, చెత్తా చెదారం పేరుకపోయి దుర్గంధం వెద జల్లుతుంది. దీంతో దోమలు విపరీతంగా పెరిగి కాలనీవాసులు రోగాల భారిన పడుతున్నారు.

పట్టించుకోని పాలకవర్గం..

నూతనంగా మున్సిపాలిటీ ఏర్పడితే అభివృద్ధి చెం దుతుందనుకుంటే నూతన పాలకవర్గం కనీస సమ స్యలపై కూడా దృష్టి పెట్టడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో కాలనీల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారాయి. అనంతారం నుంచి నందాపురం, తిరుమలగిరికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. రాత్రి పూట వెళ్లాలంటే కనీసం నడవలేని పరిస్థితి నెలకొం దని బాటసారులు వాపోతున్నారు. కోట్ల రూపాయ లతో నిధులు వచ్చాయని చెబుతున్న పాలకవర్గం అభివృద్ధి చేయడంలో మాత్రం విఫలమయ్యారన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మున్సిపల్ చైర్మన్ స్థానికంగా ఉండకపోవడం, పర్యవేక్షణ సరిగా లేక పోవడంతో అధికారులు సరిగా పనులు చేయడంలే దని స్థానికులు వాపోతున్నారు. మున్సిపాలిటీ సమ స్యలపై ఎన్నికల సమయంలో మాత్రం హామీలు ఇస్తూ తర్వాత విస్మరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో పనిచేసే కొం త మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది చుట్టపు చూపు గా వస్తూ విధులకు సరిగా హాజరు కావడం లేదని తెలుస్తోంది. ఉదయం, సాయంత్రం వేళ ల్లో కార్యాలయంలో హాజరు వేసుకొని ఇతర వ్యాపకాల్లో మునిగితేలుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. దీంతో పాటు మున్సిపాలిటీలోని కొంత మంది సిబ్బంది చిన్నచిన్న పనుల నిమిత్తం కార్యాలయానికి వెళ్లిన వారి నుంచి రూ.వేలల్లో డిమాండ్ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి వారిపై చర్యలు చేపట్టాలని, పాలకవర్గం, ఉన్నతాధికారులు మున్సిపాలిటీ అధికారుల సమస్యలు పరిష్కరించడంలో ముం దుండాలని ప్రజలు కోరుతున్నారు.

దుర్గంధం వెదజల్లుతుంది



డ్రెయినేజీ వ్యవస్థ సరిగా లేక మురుగు నీరంతా రోడ్డు మీదే నిలుస్తుంది. ఆ మురుగునీరు వాస నను భరించలేకపోతున్నాము. దుకాణాల్లోకి దుర్గంధం వెదజల్లుతుండటంతో ఎవరూ రావడం లేదు. అధికారులు డ్రెయినేజీలు నిర్మిం చి సమస్యను పరిష్కరించాలి.

– శ్రీధర్, తిరుమలగిరి

రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి



నూతనంగా మున్సిపాలిటీ ఏర్పడితే ఎంతో అభి వృద్ధి చెందుతుంది అనుకున్నాము. కనీసం రోడ్డు కూడా వేయలేదు. అనంతారం వెళ్లే రోడ్డు మరీ అధ్వానంగా తయారయ్యింది. అధికారులు స్పం దించి ఇప్పటికైనా మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధిపై దృష్టి సారించాలి.

– సోమల్లు, నందాపురం

17 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలో వానాకాలం సీజన్‌కుగాను 19 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిలో 17 కేంద్రాల లో ధాన్యం కొనుగోళ్లు బుధవారం వరకు పూర్త య్యాయి. మండలంలో సెర్ప్ ఆధ్వర్యంలో 10, జాజిరెడ్డిగూడెం, తిమ్మాపురం పీఏసీఎస్‌ల ఆధ్వ ర్యంలో 4, జాజిరెడ్డిగూడెంలో రైతు సంఘాల ఆధ్వర్యంలో 2, ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 3 చొప్పున కేంద్రాలను ఏర్పాటు చేసి ధాన్యం కొను గోళ్లను చేపట్టారు. అయితే ఇప్పటి వరకు సెర్ప్, ఎన్‌డీసీఎంఎస్, రైతు సంఘాలు, తిమ్మాపురం పీఏసీఎస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 17కేం ద్రాలలో ధాన్యం కొనుగోళ్లు పూర్తిచేశారు. జాజిరె డ్డిగూడెం పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రామన్నగూడెం, కొమ్మాల కేంద్రాలలో ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతున్నాయి. మొత్తం అన్ని కేం ద్రాల్లో ఇప్పటి వరకు సుమారు 5లక్షల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మరో వారం రోజుల్లో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తవుతుందని పీఏసీఎస్ అధికారులు తెలిపారు.

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ శ్రీనివాసరావు

సూర్యాపేట రూరల్ : గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని ఎంపీడీఓ శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. బుధ వారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై అధికారులకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీల్లో నాణ్యమైన మొక్కలు పెంచాలన్నారు. గ్రామపం చాయతీకి సంబంధించిన ఏడు రకాల రిజిస్టర్లతో నివేదిక అందించాలన్నారు. గ్రామాల్లో పరిశుభ్ర మైన వాతావరణం ఉండే విధంగా పారిశుద్ధ్యం మెరుగుపర్చాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ పరంకుశరావు, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యద ర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయం అభివృద్ధికి తీర్మానం



ఆలయ అర్చకుడికి తీర్మాన ప్రతిని చూపుతున్న గ్రామస్తులు

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలోని శ్రీయోగానందలక్ష్మీ నర్సింహస్వామి ఆలయ అభివృద్ధి దాతల సహ కారంతో చేపట్టాలని గ్రామస్తులు ఏకగ్రీవంగా తీర్మానించారు. బుధవారం గ్రామంలో గ్రామస్తులు పార్టీలకతీతంగా కలిసి సమావేశమై ఆలయ అభివృ ద్ధికి చేపట్టాల్సిన విషయమై చర్చించారు. ముఖ్యం గా ఆలయంలో దాతల సహకారంతో సుమారు రూ.30లక్షలతో రాజగోపురం, కల్యాణమండపం, ఆలయం చుట్టూ రేకుల షెడ్డు నిర్మించాలని నిర్ణ యించారు. గ్రామస్తులు కమిటీగా ఏర్పడి దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ అర్చకుల సహకారంతో అభివృద్ధి చేయాలని తీర్మానించారు. కార్యక్రమంలో శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి భక్తమండలి, గ్రామస్తులు, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా క్రీస్తు జన్మదిన జాతర మహోత్సవం



ఫణిగిరి సీఎస్ఐ చర్చిలో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రుబెన్‌మార్క్

నాగారం : మండల పరిధిలోని ఫణిగిరి సీఎస్ఐ చర్చిలో బుధవారం క్రీస్తు జన్మదిన సాంస్కృతిక జాతర మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా కరీంనగర్ అధ్యక్ష మండల బిషప్ ప్రొఫెసర్ రూబెన్‌మార్క్, పరిమళా రూబెన్ మార్క్‌లు చర్చిలో జ్యోతి ప్రజ్వలన చేసి, క్రీస్తు జన్మ దిన ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమం లో పాస్టర్లు సుదర్శన్, జాకోబ్, అమృతరావు, పురు షోత్తం, రత్నాకర్, కదారి సోమయ్య, చింతపల్లి విజయ్, జక్కుల రాజు, ముదిగొండ లాజర్, కర్నే మాణిక్యం, గోడిశాల అనిల్, కరుణ యూత్ సభ్యు లు, వివిధ గ్రామాల యూత్ సభ్యులు, సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



తుంగతుర్తి : ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు, ఉపాధ్యాయులు



తిరుమలగిరి : ఆర్థికసాయం అందజేస్తున్న యూత్ క్లబ్ సభ్యులు

తుంగతుర్తి : మండల పరిధిలోని దేవునిగుట్టతం డాకు చెందిన గుగులోతు వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో 2000–2001లో ఆయనతో పాటు చదివిన పదోతరగతి పూర్వవిద్యార్థులు, విద్యాబోధన చేసిన తుంగతుర్తి శ్రీవిద్యాభారతి హైస్కూల్ ఉపాధ్యాయులు కలిసి బుధవారం మృతుడు వెంకన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుం బ సభ్యులను పరామర్శించి మృతుడి భార్య తారాబాయికి రూ.50వేల ఆర్థికసాయం అందజే శారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నసీరోద్దీన్, వెంకటగోపాల్, తాళ్లపల్లి సోమన్న, మల్లయ్య, స్నేహితులు వగలగాని మల్లేష్, గుండగాని సుధాక ర్, గుగులోతు ఈరోజీ, వెలుగు సైదులు, ఆంబోతు ఈరు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని తాటి పాముల గ్రామానికి చెందిన అభ్యుదయ యువ జన సమాఖ్య యూత్ సభ్యుడు రేగుల యాదగిరి తండ్రి కొండయ్య ఇటీవల మృతి చెందాడు. బుధ వారం మృతుడి కుటుంబ సభ్యులకు అభ్యుదయ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో రూ.16వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు రేగుల మహేందర్, రమేష్, దయాయాదవ్, యాకస్వామి, కృష్ణ, ప్రవీణ్, నాగరాజు, సంతోష్, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం



కోదాడఅర్బన్ : అన్నప్రసాదాన్ని తీసుకొస్తున్న దాతలు శాంతిలాల్, మమత

కోదాడఅర్బన్ : కోదాడ పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం బాలాజీనగర్‌కు చెం దిన బాణోతు శాంతిలాల్, మమత దాతృత్వంతో అయ్యప్ప మాలధారులకు అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి తెలిపారు. గెల్లా సరస్వతి జ్ఞాపకార్థం భర్త రంగారావు కూడా అన్న దానానికి సహకరించారని తెలిపారు. ఈ సంద ర్భంగా దాతలను సత్కరించారు. కార్యక్రమంలో గురుస్వామి రామనాథం, ఆలయ కమిటీ సభ్యు లు, తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శించిన సైదిరెడ్డి



మాజీ సీఎం కేసీఆర్‌ను పరామర్శిస్తున్న హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్ : హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రి లో చికిత్స పొందుతున్న మాజీ సీఎం కేసీఆర్‌ను హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బుధవారం పరామర్శించారు. ఈసందర్భంగా కేసీ ఆర్ ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

రైతుల ప్రయోజనాలకే నీటి విడుదల

శాలిగౌరారం: ప్రస్తుత యాసంగి సీజన్‌లో వరి నార్లు పోసుకునేందుకు అదును దాటిపోతుందనే ఉద్దేశంతో రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టు కొని శాలిగౌరారం ప్రాజెక్టు నుంచి మంగళవారం సాగునీటిని విడుదల చేశామని నీటిపారుదల శాఖ ఏఈ రాములు తెలిపారు. బుధవారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు నుంచి సాగునీటి విడుదల చేసిన విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులు ప్రొటోకాల్ అంశాన్ని లేవనెత్తి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అధికారుల సమాచారంతో సాగునీటి విడుదల చేశామన్నారు.

ఆర్టీసీ సర్వీసులను విస్తరించాలి

మోతె : కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించినందున ఆర్టీసీ బస్సు సర్వీసులను విస్తరించాలని సీపీఎం జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు ప్రభుత్వాన్ని బుధవారం డిమాండ్ చేశాడు. అదే విధంగా ఆరోగ్య శ్రీ పరిమితిని పది లక్షలకు పెం చాలని కోరారు. రాష్ట్రంలో సుమారు 4 వేల గ్రామా లకు బస్సు సౌకర్యం లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

మాలధారుల ఇరుముడి

మునగాల : మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో బుధవారం అయ్యప్ప మాలధారుల ఇరుముడి మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గురుస్వామి తడకమళ్ల శ్రీను మాలధారులకు ఇరుముడులు కట్టారు. అనం తరం వారు ఇరుముడులు ధరించి శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు.

కార్తీకమాస ముగింపు పూజలు



సంతోషిమాత దేవాలయంలో పూజలకు హాజరైన భక్తులు



అన్నపూర్ణ సహిత విశ్వనాథస్వామి ఆలయంలో ఆకాశదీప పూజలు

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణం లోని శ్రీ సంతోషిమాత ఆలయంలో బుధవారం కార్తీకమాసం ముగింపు సందర్భంగా ఆకాశదీపం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు భట్టారం వంశీకృష్ణ, శ్రీసత్య సాంబశివ స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు చేశారు. ధ్వజస్తం భంపై ఉన్న ఆకాశదీపాన్ని కిందకు దింపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులనుద్దేశిం చి మాట్లాడారు. కార్తీకమాసంలో దీపారాధనకు ఎం తో ప్రాశస్త్యం ఉందన్నారు. కార్తీక మాసం మొదటి రోజున ప్రారంభమైన ఆకాశదీపం నెలరోజులు పూజలందుకొని ముగింపు కార్యక్రమం నిర్వహిం చినట్లు తెలిపారు. చివరి రోజున దీపం వెలిగిస్తే నెల రోజుల ఫలితం ఒక్కరోజులోనే కలుగుతుందని వివ రించారు. కార్యక్రమంలో దేవాలయ అధ్యక్ష, కార్య దర్శులు నూక వెంకటేశంగుప్త, బ్రాహ్మండ్లపల్లి ముర ళీధర్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

విశ్వనాథస్వామి దేవాలయంలో..

సూర్యాపేట పట్టణంలోని అన్నపూర్ణ సహిత శ్రీ విశ్వనాథస్వామి దేవాలయంలో బుధవారం ఆకాశ దీపం పూజను దేవాలయ ప్రధాన అర్చకుడు వలి వేటి వీరభద్రశర్మ ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో దేవాలయ సహాయ అర్చకులు సాగర్‌శర్మ, సిబ్బంది సతీష్, శివ, భక్తులు పాల్గొన్నారు.

తపాలా ఉద్యోగులపై నిర్లక్ష్యం తగదు



తపాలా ఉద్యోగుల సమ్మెను ఉద్దేశించి మాట్లాడుతున్న నాగరాజు

కోదాడఅర్బన్ : గ్రామీణ డాక్ సేవా (జీడీఎస్) ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగ దని ఆలిండియా గ్రామీణ డాక్ సేవా యూనియన్ సూర్యాపేట డివిజన్ కార్యదర్శి నాగరాజు అన్నారు. కోదాడలోని తపాలా కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులకు ఆయన బుధవారం సంఘీభావం తెలిపి మాట్లా డారు. కమలేష్ చంద్ర కమిటీ చేసిన 11 సిఫార్సు లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 8 గంటల పనితో పాటు పెన్షన్ ప్రయోజనాలు అమ లు చేయాలని కోరారు. పెయిడ్ లీవ్‌కు 180 రోజుల వరకు దాచుకుని నగదుగా మార్చుకునే సౌకర్యం కల్పించాలన్నారు. జీడీఎస్ ఉద్యోగులను టార్గెట్ రూపంలో వేధించడం ఆపాలన్నారు. కమీషన్ పద్ధతి రద్దు చేసి జీడీఎస్‌లు చేసే ప్రతి పనిని వర్క్ లోడ్‌కి తీసుకోవాలని కోరారు. తమ డిమాండ్లు నెర వేర్చేవరకు సమ్మె విరమించేది లేదని అన్నారు. యూనియన్ నాయకులు శ్రీకాంత్, పుల్లయ్య, మల్ల య్య, దివ్య, శ్రీను, సైదులు, మగత, గోపీ, నజీర్, వెంకట్, జీడీఎస్ ఉద్యోగులు పాల్గొన్నారు.

22న మండల సర్వసభ్య సమావేశం

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 22న ఉదయం 11గంటలకు అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యా లయంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్స య్యయాదవ్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కతురోజు ఉమేష్ బుధ వారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా వేశానికి అన్ని శాఖల అధికారులు మండల వివరాలతో హాజరుకావాలని కోరారు.

క్రీడా ప్రాంగణం భూమిని కాపాడాలని వినతి

మోతె : మండల కేంద్రంలో ప్రభుత్వ క్రీడా ప్రాంగణానికి కేటాయించిన ప్రభుత్వ భూమిని మోతె గ్రామానికి చెందిన కొం దరు ఆక్రమిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకొని ఆ భూమిని కాపాడాలని గ్రామ యువకులు కోరారు. ఈమేరకు బుధ వారం స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌కు విన తిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుల క్రీడాభివృ ద్ధికి ఏర్పాటు చేసిన భూమిని రక్షించాల న్నారు. కార్యక్రమంలో అనిల్, ఎల్.రాజు, తదితరులు పాల్గొన్నారు.

చనుపల్లిలో చిరుధాన్యాలపై నేడు అవగాహన సదస్సు

అనంతగిరి : మండలంలోని చనుపల్లి గ్రామంలో గురువారం సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరుధా న్యాలపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్ ఎం.గోపి బుధవారం తెలిపారు. కార్యక్రమంలోచిరుధాన్యాలు, చిరుధాన్యాల ఉత్ప త్తులను ప్రదర్శించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు, మహిళలు పాల్గొనాలని కోరారు.

నేడు బొడ్రాయి ప్రతిష్ఠ

నడిగూడెం : మండల పరిధిలోని చాకిరాలలో గురువారం బొడ్రాయి ప్రతిష్ఠాపనోత్సవం నిర్వ హించనున్నట్లు ఆ గ్రామపెద్దలు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామి ఆలయం ఎదుట ధ్వజస్తంభ ప్రతిష్ఠ, విఘ్నేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

నిరుపయోగంగా క్రీడా ప్రాంగణాలు

- ఆట వస్తువులు, సరైన వసతులు లేకపోవడంతో ఆసక్తిచూపని క్రీడాకారులు
- వృథా అవుతున్న కోట్లాది రూపాయల ప్రజాధనం



కోటినాయక్‌తండా వద్ద వసతులు లేకుండా ఏర్పాటు చేసిన క్రీడామైదానం

ఆత్మకూర్ (ఎస్) : గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారు లను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగ ణాలు నిరుపయోగంగా మారాయి. గతంలో పట్టణాలు, జిల్లా కేంద్రాలకే పరిమితమైన క్రీడా ప్రాంగణాలను పల్లెలకు విస్తరించేలా ప్రభుత్వం శ్రీకారం చుట్టడంతో అధికారులు రెండేళ్ల కిందట గ్రామాల్లో క్రీడా స్థలాలను గుర్తించారు. అనేక గ్రామాల్లో స్థలాల సమస్య తలెత్తడంతో అధికారులు అనుకూలమైన స్థలాలను ఎంపిక చేసి ఆదరాబాద రాగా ప్రారంభించారు. వాటిలో ఏర్పాటు చేసిన క్రీడా సామగ్రి వ్యాయామం, ఆటలు ఆడుకునేం దుకు అనుకూలంగా లేకపోవడంతో అవి నిరుపయో గంగా మారాయి. చాలా చోట్ల క్రీడా ప్రాంగణాల బోర్డులు మాత్రమే ఏర్పాటు చేసి చేతులు దులుపుకు న్నారు. కనీసం ప్రాంగణంలో చదును కూడా చేయ లేదు. పలు మైదానాల్లో కబడ్డీ, వాలీబాల్, షటిల్ లాంటి క్రీడలు ఆడే విధంగా ఏర్పాట్లు చేయడంతో పాటు క్రీడా సామగ్రిని సమకూర్చింది. అయితే ఈ క్రీడా మైదానాలు గ్రామాలకు సమీపంలో లేకపోవ డంతో ఈ మైదానాలకు వచ్చేందుకు యువకులు ఆసక్తి చూపడం లేదు. దీంతో చాలా గ్రామాల్లో పిచ్చిమొక్కలతో దర్శనమిస్తున్నాయి. కొన్ని గ్రామా ల్లో ఆడుకునే స్థలం తక్కువగా ఉండగా.. ఏదో నామ మాత్రంగా బోర్డును తగిలించారు. ఇలాంటి చోట్ల యువకులకు ఆడుకునేందుకు ఎలాంటి ఏర్పాట్లు లేకపోవడంతో పాటు ఇటువైపు వచ్చేందుకు ఎవరూ ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికైనా నూతనంగా ఏర్ప డిన ప్రభుత్వం వాటిని అభివృద్ధి చేసి యువకులు అందులో ఆడేలా అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

మైదానాల్లో సౌకర్యాలు కల్పించాలి



క్రీడా మైదానాల పేరిట గ్రామాల్లో బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో ఆట వస్తు వులు, సరైన మైదానం అందుబాటులో లేదు. ఈ మైదానాలతో యువకులకు ఎలాం టి ప్రయోజనం లేదు. కేవలం నిధులు కాజే సేందుకు మాత్రమే పనికొచ్చాయి. ఇప్పటికై నా ఈ మైదానాల వద్ద సౌకర్యాలు కల్పించి అందుబాటులోకి తీసుకురావాలి.

– కరుణాకర్‌రెడ్డి, కోటినాయక్‌తండా